




దస్తురాబాద్ : జాన్సన్ నాయక్‌తో కాంగ్రెస్ నాయకులు



ఉట్నూర్‌రూరల్ : లక్కారంలో వినూత్నంగా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఉట్నూర్‌రూరల్ : : దొంగచింత గ్రామంలో కరపత్రాలు అందిస్తున్న ఎంపీపీ

# కాంగ్రెస్, బీజేపీని నమ్మవద్దు

- ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్
- సట్వాజీగూడలో ప్రచారం
- ప్రతి కార్యకర్త అభ్యర్థి గెలుపునకు కష్టపడాలి : వేణుగోపాలాచారి

ఇంద్రవెల్లి, నవంబర్ 18 : కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులతోపాటు నాయకుల బూటకపు మాటలను నమ్మవద్దని జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని సట్వాజీగూడ గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లతో కోరారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధితోపాటు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. పీఏసీఎస్ చైర్మన్ మారుతి పటేల్‌డోంగ్రే, మాజీ ఎంపీపీ కనక తుకారాం, బీఆర్‌ఎస్ నాయకులు బాబు ముండే, బాపురావ్, అంగద్, అనురత్, పాండురంగ్, నాగోరావ్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి కార్యకర్త కష్టపడాలి

ఖానాపూర్ రూరల్, నవంబర్ 18 : బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఐడీసీ చైర్మన్ వేణుగోపాలాచారి పేర్కొన్నారు. ఖానాపూర్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో శనివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, ఏపీపీఎస్సీ మాజీ సభ్యుడు పైడి పల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌తో సమావేశం నిర్వహిం చారు. ఈ నెల 26న నిర్వహించనున్న కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతంపై చర్చించారు.



ఖానాపూర్ : గాంధీనగర్ కాలనీలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

### ఖానాపూర్‌లో ప్రచారం

ఖానాపూర్, నవంబర్ 18 : ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను గెలిపిం చాలని కోరుతూ 1, 2, 9 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జాన్సన్ నాయక్‌కు నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టాలని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, కౌన్సిలర్ కావలి సంతోష్ కోరారు. నాయకులు గుగ్గిళ్ల రాజేందర్, ద్యావతి రాజేశ్వర్, బక్కశెట్టి కిశోర్, చుక్కల నరేశ్, కిషన్, లింగన్న, త్రివేణి, శివ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

దస్తురాబాద్, నవంబర్ 18 : ఎర్రగుంట గ్రామానికి చెందిన దాదాపు 20 పైగా కాంగ్రెస్ నాయకులు శనివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పారు. వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### పెద్దబెల్లాల్‌లో..

కడెం, నవంబర్ 18 : పెద్దబెల్లాల్ గ్రామంలో బీఆర్‌ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు బోయిని మంగ, పెద్దబెల్లాల్ సర్పంచ్ రమాదేవి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకూ తిరుగుతూ జాన్సన్‌నాయక్‌కు ఓటు వేయాలని అభ్యర్థిం చారు. బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి భారీ మెజారీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సరిత, నాయకులు రాజేశ్వరి, నుస్రత్, కరుణ, తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రవెల్లి : సట్వాజీగూడలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్

### ఉట్నూర్‌లో..

ఉట్నూర్, నవంబర్ 18 : మండల కేంద్రంలో పలు కాలనీల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, జడ్పీటీసీ చారులత, నాయకులు మర్సుకోల తిరుపతి మాట్లాడుతూ గిరిజన గ్రామాలను పంచాయతీలుగా మార్చి రోడ్లు వేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి వివరించారు.

### ఉట్నూర్ మండలంలో..

ఉట్నూర్ రూరల్, నవంబర్ 18: మండలంలోని దొంగచింత, భీంజిగూడ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, డీసీసీబీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, మర్సుకోల తిరుపతి కోరారు. లక్కారం గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహిం చారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను వేడుకున్నారు. మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ముజీబ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కందు కూరి రమేశ్, సెడ్మకి సీతారం, నాయకులు పెందూర్ ప్రభాకర్, భూమన్న, ఉప సర్పంచ్ కోల సత్తన్న, భూమన్న, సిడాం సోనేరావు, విషం రావు, మక్బుల్, బలవంత్, ముంజం అనుదీప్, గంగేశ్వర్, ఆశన్న, మర్సుకోల సరస్వతి, పోసక్క, బబిత, పెందూర్ పుష్పరాణి, రంజనాబాయి, రాజమణి, దూట మహేందర్, సాజిత్ సిద్దిఖీ, గంగరాజు, కేశవ్, నాయకులు పాల్గొన్నారు. హస్నాపూర్ గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ శారద, జ్ఞానోబా, రామ్, అజయ్, జాదవ్ వసంత్, మాను, నాందేవ్, రౌఫ్, ప్రకాశ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వినూత్న ప్రచారం

ఉట్నూర్ రూరల్, నవంబర్ 4 : ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ నాయకులు ఓటర్లను ఆకట్టుకునేలా వినూత్నంగా ప్రచారం చేశారు. కూరగాయలు, కిరాణ, లాండ్రీ షాపులతో పాటు ఇండ్లల్లో పనులు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు.

## ప్రతి కార్యకర్తకూ బీఆర్‌ఎస్ అండ

ఖానాపూర్, నవంబర్ 18 : ప్రతి కార్యకర్తకూ అండగా బీఆర్‌ఎస్ నిలుస్తుందని ఖానాపూర్ పట్టణ మాజీ అధ్యక్షుడు గుగ్గిళ్ల రాజేందర్ పేర్కొన్నారు. ఖానాపూర్‌లోని శాంతినగర్ కాలనీకి చెందిన అయిల్నేని అశోక్‌రావు అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఆయనను పరామర్శించారు. ఇందులో నాయకులు కావలి సంతోష్, రాజేశ్వర్, కిశోర్, రాజన్న బీఆర్‌ఎస్ శ్రేణులు ఉన్నారు.

## ఓటరు స్లిప్పుల పంపిణీ

దస్తురాబాద్, నవంబర్ 18 : అసెంబ్లీ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా శనివారం ఆయా గ్రామాల్లో ఓటరు స్లిప్పులను బీఎల్వోలు పంపిణీ చేశారు. ఈ నెల 21 తేదీలోగా ఓటరు స్లిప్పులను పంపిణీ చేస్తామని తహసీల్దార్ ఎండీ జాకీర్ తెలిపారు.

## ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

ఖానాపూర్ టౌన్, నవంబర్ 18 : ఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పాఠశాల హెచ్ఎం వీ వెంకటేశ్ పేర్కొన్నారు. ఖానాపూర్‌లోని ఏసీ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. అర్హులు ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయ సిబ్బంది గయాజ్, సీతుని తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల సందర్శన

నిర్మల్ అర్బన్, నవంబర్ 18 : నిర్మల్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతీయ సమ న్వయకర్త గోపిచంద్ సందర్శించారు. విద్యార్థుల త్రైమాసిక పరీక్షల జవాబు పత్రా లను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇంటర్, పదోతరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రతి రోజూ స్టడీ అవర్స్ నిర్వహించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రిన్సిపాల్ సంతోష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల హాజరును పరిశీలిస్తున్న ఆర్సీవో

## టూవీలర్ మెకానిక్‌ల కార్యవర్గం

నిర్మల్ అర్బన్, నవంబర్ 18 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో సంఘం భవనంలో టూవీలర్ మెకానిక్‌ల సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పాకాల రాంచందర్, జిల్లా అధ్యక్షుడిగా మురళి, ఉపాధ్యక్షుడిగా ముజీబ్, ప్రధానకార్యదర్శిగా ఇసాక్, కోశాధికారిగా రాజేశ్, ప్రచార కార్యదర్శిగా రమణ, సంయుక్త కార్య దర్శిగా తజముల్, శ్రీనివాస్, సభ్యులుగా నహీం, సలీం ఎన్నికయ్యారు. మెకానిక్‌ల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సం ఘం సభ్యులు అధ్యక్షుడిని సన్మానించారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

లక్ష్మణచాంద, నవంబర్ 18 : ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్(డబ్ల్యూ), బాబాపూర్, కంజర్, తిర్‌పెల్లి గ్రామాల్లో బీఎస్ఎఫ్ సిబ్బందితో కలిసి కవాతు నిర్వ హించారు. అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఓటర్లందరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. సిబ్బంది పాల్గొన్నారు.



కవాతు చేస్తున్న పోలీసులు

## బీజేపీ, కాంగ్రెస్ నేతలపై కేసు

సోన్, నవంబర్ 18 : నిర్మల్ మండలంలోని ముజ్గి గ్రామంలోని శుక్రవారం రాత్రి బీఆర్‌ఎస్ ప్రచారాన్ని అడ్డుకునేందుకు వచ్చిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేసినట్లు నిర్మల్ రూరల్ ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి వస్తుండగా బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బొడ్డు చిన్న మహేందర్, గంగాసరం సాయన్న, జక్కుల గంగయ్య, చొక్కల సందీప్, కుందెల ప్రసాద్, మహేందర్, చిన్న మల్లయ్య, రాజుల ప్రవీణ్ బీఆర్‌ఎస్ ప్రచారాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

## రేపు నిర్మల్ మండల సర్వసభ్య సమావేశం

సోన్, నవంబర్ 18 : నిర్మల్ మండల ప్రజా పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఈ నెల 20న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సాయిరాం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి అధికారులు, సభ్యులు హాజరుకావాలని కోరారు.